భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, మార్చి 13 : భూగర్భ జల వనరులను పెంచడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భూగర్భ జలాల అభివృద్ధి, నిర్వహణ విధానాలపై ఏర్పాటు చేసిన శిక్షణలో ఆయన మాట్లాడారు. భూగర్భ జల వనరులను పెంచడానికి, వాన నీటిని సంరక్షించడానికి ఇంకుడు గుంతలు, చెక్ డ్యాములు, రీచార్జీ స్ట్రక్చర్స్ కట్టాలని తెలిపారు. జిల్లాలో కృష్ణ, మూసీ నదుల ప్రవాహాలతోపాటు ఎస్ఆర్ఎస్పీ, ఎన్ఎస్పీ ద్వారా సాగునీరు తాగునీరు లభ్యత ఉన్న గ్రౌండ్ వాటర్ చాలా మండలాల్లో తగ్గిపోతుందని చెప్పారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో భూ పొరలలో మార్పులు, బండల వల్ల నీరు భూమిలో ఇంకడం లేదని, అలాంటి చోట్ల ప్రత్యేక చొరవ చూపి నీరు ఇంకడానికి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో వాల్టా చట్టాన్ని అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, సీనియర్ సైంటిస్టులు డాక్టర్ ఎస్ఎస్ విఠల్, రాజబాబు , డీఆర్‌డీఓ అప్పారావు, భూగర్భ జల అధికారి బాలు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సూర్యాపేట టౌన్, మార్చి 13 : మానవ శరీరంలో ముఖ్యమైనది కిడ్నీ అని, ఇది రక్తాన్ని శుభ్రం చేసి ఊపిరితిత్తులకు అందిస్తుందని, దాని పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ వైద్యుడు సుబ్రహ్మణ్యం అన్నారు. కిడ్నీ డే సందర్భంగా వెల్‌షార్క్ ఫార్మాస్యూటికల్స్ ఆధ్వర్యంలో గురువారం ఎస్వీఆర్ ఆసుపత్రిలో కిడ్నీ సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 10శాతం మంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. కిడ్నీ వ్యాధులను త్వరగా తెలుసుకొని చికిత్స చేయించుకుంటే నివారించుకొని ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. డాక్టర్ సి.దీపక్‌కుమార్, అనిల్‌కుమార్, దుర్గాభాయి, అభిషేక్, రాకేశ్, వెల్ షార్క్ ఏరియా మేనేజర్ రాజు, రిప్రజెంటేటివ్ బ్రహ్మకుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎంఈఓ

ఉపాధ్యాయులతో కలిసి కృష్ణవేణిని సన్మానిస్తున్న ఎంఈఓ వెంకటరెడ్డి

మేళ్లచెర్వు, మార్చి 13 : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో ఆసక్తిని పెంచుకోవాలని ఎంఈఓ వెంకటరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ స్టడీ సెంటర్‌లో టెన్త్, ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన పసుపులేటి కృష్ణవేణి ఇటీవల స్పోర్ట్స్ కోటాలో రైల్వే శాఖలో ఉద్యోగం సాధించింది. మెడికల్ టెస్టులు పూర్తికాగా..త్వరలో నియామక పత్రం అందుకోనుంది. గురువారం ఆమెను ఎంఈఓ సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు నారపరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్యాపకుల బాధ్యతల స్వీకరణ

ఆత్మకూర్.ఎస్, మార్చి 13 : మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొత్తగా ఐదుగురు అధ్యాపకులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గునగంటి వెంకటేశ్వర్లు సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయుల్లో పంది అమల, తండు వెంకటేశ్వర్లు, పొట్టిపాక శ్రావణి, నిమ్మల లింగయ్య, గన్నేరుల సైదాచారి ఉన్నారు.

గంజాయి.. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

తిరుమలగిరి, మార్చి 13 : గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని కన్నారెడ్డి కుంట తండా గ్రామ పంచాయతీలో కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కళా బృందం సభ్యులు ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష పాల్గొన్నారు.

తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు

సూర్యాపేటలో మొల్లమాంబ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుమ్మర సంఘం నాయకులు

సూర్యాపేట టౌన్, మార్చి 13 : తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడంతోపాటు మొల్లమాంబ కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు యలగందుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మొల్లమాంబ 585వ జయంతి సందర్భంగా గురువారం స్థానిక కుమ్మర సంఘం భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు రేణు బాబు, పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య, నాయకులు సలిగంటి శ్రీనివాస్, మారపాక వెంకన్న, సలిగంటి వీరేందర్, నిమ్మనగోటి వెంకన్న, ఖమ్మంపాటి రాంబాబు, ఖమ్మంపాటి మురళి, సిలువేరు తాయమ్మ, చిలువేరు వెంకటమ్మ, దొమ్మాడి గంగమ్మ, ఖమ్మంపాటి యాదమ్మ, ఖమ్మంపాటి శ్రీను, వావిలాల ప్రభాకర్, ఖమ్మంపాటి రమేశ్, అలిజర్ల రమేశ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మొల్లమాంబ జయంతి వేడుకలను గురువారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేశ్, సరికొప్పుల నాగేశ్వర్‌రావు, మహేశ్, ప్రేమ్‌కుమార్, సుధాకర్, మధు, మల్లయ్య, లీల, శ్రీను, అంజి, నాగార్జున శ్రీను, సందీప్, ప్రసాద్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంతోపాటు, బేతవోలు గ్రామాల్లో గురువారం శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతిని నిర్వహించారు. సంఘం నాయకులు చిలువేరు ఆంజనేయులు, నర్సయ్య,అనిల్, లక్ష్మయ్య, పరశురాం, నరేశ్, శ్రీను, వెంకటేశ్, నరసయ్య పాల్గొన్నారు.

వడదెబ్బ సోకకుండా ముందస్తు చర్యలు తప్పనిసరి

గరిడేపల్లి : మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్

గరిడేపల్లి, మార్చి 13 : ప్రజలందరూ వడదెబ్బ సోకకుండా ముందస్తు చర్యలు తప్పనిసరిగా తీసుకునేలా అవగాహన కల్పించాలని మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ ప్రసాద్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల వైద్యుడు వి.నరేశ్ ఆధ్వర్యంలో వేసవిలో వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సరోజ, తాసీల్దార్ బి.కవిత, సీహెచ్ఓ నరసింహ, ఎంఎల్‌హెచ్‌పీ అశోక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ పాల్గొన్నారు.

వేసవి జాగ్రత్తలపై టాస్క్‌ఫోర్స్ సమావేశం

నాగారం : వేసవిలో వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం నాగారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి అధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, పోస్టాఫీసు, రేషన్ డీలర్ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యాధికారి బొమ్మగాని హర్షవర్ధన్, ఎంపీడీఓ మారయ్య, సీహెచ్ఓ బిచ్చునాయక్, ఏఓ కృష్ణకాంత్, ఆర్ఐ జార్జిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పీహెచ్ఎన్ఓ అరుణకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, సూపర్‌వైజర్ రామచంద్ర, యాదగిరి, రవిందర్‌నాయక్ పాల్గొన్నారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

నూతనకల్ : వేసవి సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారిణి ఆశ్రితరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏఎన్ఎం, ఆశకార్యకర్తలతో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగహన కల్పించారు. సీహెచ్‌వో చరణ్‌నాయక్, వైద్యసిబ్బంది ఉన్నారు.

మద్దిరాల : రాబోయే ఎండల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, మండల వైద్యాధికారిణి అమూల్య అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, రాజకీయ నాయకులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

● బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పలు చోట్ల సీఎం రేవంత్ దిష్టిబొమ్మల దహనం

● సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్

నాగారంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు

సూర్యాపేట టౌన్, మార్చి 13 : ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్ అన్నారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ గురువారం సూర్యాపేట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై ఓ రైతుగా అసెంబ్లీలో పోరాడుతున్న ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. జగదీశ్‌రెడ్డి అసెంబ్లీలో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి భయమైతుందని, రైతు సమస్యలపై చర్చిస్తే తట్టుకోలేని దద్దమ్మ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. ప్రజా క్షేత్రంలోకి రేవంత్‌రెడ్డి వస్తే ప్రజలు బట్టలిప్పి పంపేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సస్పెన్షన్‌కు భయపడేది లేదని ప్రజా క్షేత్రంలో జనం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలనూ కొట్లాడుతామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జగదీశ్‌రెడ్డికి క్షమాపణలు చెప్పి అసెంబ్లీలోకి స్వాగతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాశ్, ఆకుల లవకుశ, తాహేర్‌పాషా, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, తూడి నర్సింహారావు, బొమ్మగాని శ్రీనివాస్, మీనయ్య, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, కల్లెపల్లి మహేశ్వరి, సారంగుల కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డిపై అసెంబ్లీ సస్పెన్షన్ ఎత్తి వేయాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిగ వెంకటేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రావిచెట్టు సత్యం, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు జూలకంటి సుధాకర్ రెడ్డి, జటంగి నాగరాజు యాదవ్, భద్రునాయక్, గోవిందరెడ్డి, లచ్చిరాంనాయక్ పాల్గొన్నారు.

నాగారం : ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ నాగారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగదీశ్‌రెడ్డి సంధించే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న, దోమల బాలమల్లు, ఈరేటి అంజి, పెసర సోమిరెడ్డి, చిప్పలపల్లి సోమయ్య, తరాల ఆంజనేయులు, పాశం మధుసూదన్, దోమల వెంకన్న, కన్నెబోయిన మల్లేశ్, దేవరకొండ మురళి, బుర్రి సురేశ్, గణేశ్ తదితరులు ఉన్నారు.

అర్వపల్లి : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పై సస్పెన్షన్ ను నిరసిస్తూ వెంటనే సస్పెన్షను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ అర్వపల్లి మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సస్పెన్షన్లకు భయపడని ప్రజాక్షేత్రంలో రైతాంగం ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పుడు కొట్లాడుతుందని అన్నారు. మండలాధ్యక్షుడు దావుల వీరప్రసాద్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు కట్టెల మల్లేశ్, గోసుల విజయ్, ఎల్లంరాజు, పెద్దులు, రాజలింగం, ప్రభు, వెంకన్న, నరేశ్, లింగరాజు, సంతు పాల్గొన్నారు.

తుంగతుర్తి : జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని తుంగతుర్తిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, గుండగాని దుర్గయ్య, గాజుల యాదగిరి, గోపగాని శ్రీను, ఆంగోతు నరేశ్, గుగులోతు వీరోజీ, కొండగడుపుల వెంకటేశ్, బొజ్జ సాయి, కిరణ్, మల్లేశ్, మల్లికార్జున్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కారులో నుంచి రూ. 2.50 లక్షల నగదు చోరీ

నేరేడుచర్ల, మార్చి 13 : నేరేడుచర్ల పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో గంగోత్రి ఆసుపత్రి ఎదుట ఆపి ఉన్న కారులో నుంచి రూ. 2.50లక్షల నగదును గుర్తు తెలియని వ్యక్తులు గురువారం దొంగలించారు. బాధితుడు గంగోత్రి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కనకపూడి మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 8 .50 గంటలకు ఖమ్మంలోని ఓ బ్యాంకులో నగదు వేసేందుకు రూ. 3 లక్షల నగదు బ్యాగులో పెట్టి కారులో ఉంచినట్లు తెలిపారు. చిన్న పని నిమిత్తం కారును రోడ్డుపైనే నిలిపి ఆసుపత్రికి వెళ్లి 5 నిమిషాల వ్యవధిలో తిరిగి కారు వద్దకు చేరుకున్నట్లు తెలిపారు. కారులో ఉంచిన నగదును చూసుకోకుండా ఖమ్మం వెళ్లి బ్యాంకు వద్ద చూసుకోగా అందులో కేవలం రూ. 50వేలు మాత్రమే ఉన్నాయని, రూ. 2.50 లక్షల నగదు దొంగలించనట్లు గుర్తించానని చెప్పాడు. ఖమ్మం నుంచి వచ్చి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు

బీఆర్ఎస్ నాయకుల నివాళి

అర్వపల్లి, మార్చి 13 : అర్వపల్లి మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు ముత్యాల బాబు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. తుంగతుర్తి మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, మాజీ జడ్పీటీసీలు దావుల వీరప్రసాద్ యాదవ్, జీడీ భిక్షం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెల మల్లేశ్, నరేశ్, పెద్దయ్య, వీరపాపయ్య, సత్యనారాయణ, వెంకన్న, సందీప్ ఉన్నారు.

లారీని ఢీకొట్టిన టిప్పర్.. డ్రైవర్‌కు గాయాలు

హుజూర్‌నగర్, మార్చి12 : లారీని మట్టి టిప్పర్ ఢీకొన్న సంఘటన హుజూర్‌నగర్‌లో గురువారం చోటు చేసుకుంది. పట్టణంలో తెల్లవారు జామున 5 గంటలకు వెళ్తున్న లారీని వెనుక నుంచి వచ్చిన మట్టి టిప్పర్ ఢీ కొట్టడంతో టిప్పర్ డ్రైవర్ కొండ వర్మకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రాక్టరు.. బైకు ఢీ..యువకుడు మృతి

కోదాడ, మార్చి 13 : ట్రాక్టర్, బైకు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు ఎక్స్‌రోడ్డులో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం శాంతినగర్ గ్రామానికి చెందిన తల్లోజు దుర్గాచారి (27) కోదాడ పట్టణంలోని హిందూజా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్నాడు. పని నిమిత్తం కోదాడ నుంచి మేళ్లచెర్వు వెళ్తున్న క్రమంలో కాపుగల్లు ఎక్స్‌రోడ్డు వద్ద కాపుగల్లు గ్రామం నుంచి స్పీడ్‌గా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో దుర్గాచారికి తీవ్ర గాయాలయ్యాయి. దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయాడు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నడిగూడెం, మార్చి 13 : మండల పరిధిలోని తెల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. టీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు మేకల వీరబాబు, ఉదయ్, సందీప్, రాము నాయక్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

పాలకవీడు : జాన్‌పహాడ్ దర్గా ఆవరణలో మొక్క నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు, మార్చి 13 : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి షోయబ్, బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ ఆధ్వర్యంలో జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా ఎదుట కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. దర్గా ఆవరణలో మొక్కలను నాటారు. హరిత సేన ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఇంజమూరి రాజేశ్, నాయకులు మమత, అంజియాదవ్, శ్రీకాంత్, శ్రీను, రాజశేఖర్ అశోక్‌నాయక్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో సముచిత పాత్ర పోషించిన కవిత

కోదాడ : తెలంగాణ ఉద్యమంలో సముచిత పాత్ర పోషించిన కల్వకుంట్ల కవిత పార్లమెంట్, శాసన మండలిలో తెలంగాణ ప్రజల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదాడ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్‌కే నయీమ్ అన్నారు. కోదాడలో గురువారం కవిత జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేశారు. ఈ వేడుకల్లో మాజీ కౌన్సిలర్ లలిత, కర్ల సుందర్‌బాబు, మామిడి రామారావు, ఉపేందర్, పిట్టల భాగ్యమ్మ, అబూబకర్, దొంగరి శ్రీనివాస్, బచ్చలకూరి నాగరాజు, మొయినుద్దీన్, రాంబాబు, వెంకటనారాయణ, నరేశ్ యాదవ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రంలో.. : ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు గురువారం కోదాడకు సమీపంలోని అశోక్‌నగర్‌లో శనగల రాధాకృష్ణ అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లల మధ్య వేడుకలు నిర్వహించి అన్నదానం చేశారు. దరావత్ లక్ష్మణ్, నాగశేఖర్, శంకరాచారి, నాగుల్ మీరా పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా జాగృతి నాయకుడు మస్తాన్ పేదలు, దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జగన్ నాయక్, జాగృతి నాయకులు గోవర్ధన్, సుధాకర్, లక్ష్మణ్, నర్సింహారావు, రాజేశ్, నల్లగొండ బీఆర్ఎస్ యూత్ నాయకులు ములకలపల్లి రాంబాబు, సోషల్ మీడియా సభ్యులు నాగశేఖర్, శంకరాచారి, వేణు, భిక్షం, నాగార్జున, నాగరాజు పాల్గొన్నారు.

కోదాడలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్, నాయకులు

ప్రశాంతంగా హోలీ జరుపుకోవాలి : ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, మార్చి 13 : జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున ఎస్పీ కె.నరసింహ గురువారం ఒక ప్రకటనలో హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కలిసిమెలిసి ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, అతి వేగంతో వెళ్లొద్దని తెలిపారు. డీజేలు, బాణసంచా నిషేధమని, పోలీసుల సూచనలు పాటిస్తూ మధ్యాహ్నం 12గంటల వరకు వేడుకలు ముగించుకోవాలని చెప్పారు. అలాగే యువత వాహనాలను వేగంగా నడపవద్దని, నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లొద్దని గరిడేపల్లి ఎస్ఐ నరేశ్, నాగారం ఎస్ఐ ఐలయ్య సూచించారు.

ఆదర్శప్రాయుడు చింతలపాటి శంభయ్య


చింతలపాటి శంభయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ టౌన్, మార్చి 13 : పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు చింతలపాటి శంబయ్య ఆదర్శప్రాయుడు అని పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాయం పట్టాభిరెడ్డి, బొల్లు రాంబాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కార్యవర్గం పలువురు పట్టణ ప్రముఖులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాయం పట్టాభిరెడ్డి, బొల్లు రాంబాబు, పాండు రంగారావు, ఆర్. సీతారామయ్య, పార సీతయ్య, వేనేపల్లి సత్యనారాయణ, చింతలపాటి చంద్రశేఖర్, చింతలపాటి శ్రీనివాసరావు, సుంకర సత్యనారాయణ, ఓరుగంటి సత్యనారాయణ, హరి బాబు, వేనేపల్లి శ్రీనివాస్‌రావు, సుంకర నాగయ్య, పారా వెంకటేశ్వర్లు, వాచేపల్లి వెంకటేశ్వరెడ్డి, శంకర్, నాగేశ్వరరావు, తోట రంగారావు పాల్గొన్నారు.

సూర్యాపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అర్వపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు

చివ్వెంలలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా?

● మాజీ జడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి